Eenadu

Dt: 6/11/17



ఇటీవల గవర్నర్, మంత్రి కేటీఆర్‌లతో కలిసి మెట్రోరైలులో ప్రయాణించిన ఎస్పీ సింగ్, చిత్రంలో ఆ సంస్థ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తదితరులు

# ఆరంభం నాడూ... ప్రారంభం నాడూ ఆయనే!

## 'హైదరాబాద్ మెట్రోరైలు' ఛైర్మన్‌గా ఎస్పీసింగ్ ఘనత

హైదరాబాద్ మెట్రోరైలు (హెచ్ఎంఆర్) ఛైర్మన్‌గా ఎస్పీసింగ్‌ది అరుదైన ఘనత. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శే ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎస్పీసింగ్ ఉన్నారు. 2007లో హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ ఏర్పాటైనప్పుడు మాత్రం... పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దీనికి ఛైర్మన్‌గా ఉండేవారు. ముఖ్య కార్యదర్శి హోదాలో ఆ సమయంలోనూ ఎస్పీసింగ్ సంస్థ తొలి ఛైర్మన్‌గా వ్యవహరించడం విశేషం. 1983 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శేఖర్ ప్రసాద్ సింగ్ (ఎస్పీసింగ్) సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి సమావేశంలో ఈ విషయాన్ని గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. – ఈనాడు, హైదరాబాద్